RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి94 పేజీలు 04గురువారం18సెప్టెంబర్ 2025



## పోరాటాల గడ్డ తెలంగాణ

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం.మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు.పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.




## కొత్త పార్టీ స్థాపించిన తీన్మార్ మల్లన్న

మన సాక్షి గొంతుక డెస్క్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. తన పార్టీకి 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' అని పేరు పెట్టినట్లు ప్రకటించారు.హైదరాబాద్ తాజ్ కృష్ణ హొటల్ లో పార్టీని ప్రకటించారు. పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీ (గా ప్రకటించిన మల్లన్న.. పార్టీ విధివిధానాలు, లక్ష్యాలు ప్రకటించారు. పార్టీ జెండాను ఎరుపు, ఆకుపచ్చ రంగులో తీసుకొచ్చారు.జెండా మధ్యలో పడికిలి బిగించిన చేయితో పాటు.. కార్మిక చక్రం, వరి కంకులతో జెండా రూపొందించారు. జెండా పై భాగంలో ఆత్మ గౌరవం, అధికారం, వాటా నినాదాలను పేర్కొన్నారు. అదే విధంగా పిడికిలి కింది భాగంలో పార్టీ పేరును తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేర్కొన్నారు.



## పొలాలకు నిప్పు పెడితే జైలుకే

మన సాక్షి గొంతుక డెస్క్ పంట వ్యర్థాలు దహనం చేస్తున్న కొందరిని జైలుకు పంపిస్తేనే మిగతా వాళ్లకి వార్నింగ్ ఇచ్చినట్లు అవుతుందని పేర్కొంది. ఈ అంశంపై అమికస్ క్యూరీ అపరాజిత సింగ్ మాట్లాడారు. పంట వ్యర్థాలు తగలబెట్టకుండా ఉండేందుకు రైతులకు సబ్సిడీలు, వివిధ పరికారాలు అందిస్తున్నట్లు చెప్పారు. శాటిలైట్లు ఆయా ప్రాంతాల మీదుగా వెళ్లేటప్పుడు కాకుండా మిగిలిన సమయాల్లో పంట వ్యర్థాలు దహనం చేయొచ్చని అధికారులు తమకు చెప్పినట్లు రైతులే చెబుతున్నారని ఆయన కోర్టుకు తెలిపారు. దీనిపై ఎన్నిసార్లు ఉత్తర్వులు ఇచ్చినా కూడా ఫలితం లేదని అన్నారు.మరోవైపు ఈ పంట వ్యర్థాల సమస్యను పరిష్కరించేందుకు అధికారులు రైతులకు శిక్ష, జరిమానా ఎందుకు విధించకూడదని సుప్రీంకోర్టు ప్రశ్నించింది

## మహిళల కోసం మరో కొత్త పథకం



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలోని మహిళల కోసం మరో కొత్త పథకం ప్రారంభించింది.'ఇందిరా మహిళా డెయిరీ' పథకం ఈ ఇందిరా మహిళా డెయిరీ స్కీమ్ కింద ఎంపిక చేసిన మహిళలకు రెండు గేదెల చొప్పున పంపిణీ చేయనుంది రాష్ట్ర ప్రభుత్వం. పైలెట్ ప్రాజెక్టుగా ఖమ్మం జిల్లాను ఎంచుకుంది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో తాజాగా ఈ పథకం ప్రారంభం అయింది. ఈ పథకం ద్వారా ఎంపికైన మహిళా లబ్ధిదారులకు 80 శాతం సబ్సిడీతో రెండు గేదెలను పంపిణీ చేస్తారు. మొదటి విడతలో 125 యూనిట్ల గేదెలు అందజేశారు

## మహిళల అభివృద్ధికి అండగా నిలుస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, "మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం. కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష్యం" అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో రోల్ మోడల్గా తీర్చిదిద్దుతామని చెప్పారు.విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఎఫ్ఆర్బీఎం నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరారు. క్రీడల అభివృద్ధికీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని సీఎం తెలిపారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నామని వెల్లడించారు.

మన సాక్షి
గొంతుక
గురువారం18
సెప్టెంబర్ 2025

## జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కూన్సత్ సంతోష్ రామ్





మనసాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం చేసినటువంటి పోరాటంలో కొన్ని వందల మంది హిందువులు రజాకారుల రాక్షసత్వానికి బలైపోయిన తరువాత 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న నిర్ణయాలతో రజాకారుల నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కి విముక్తి కలిగించిన మహనీయులను గుర్తు చేసుకుంటూ ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంచిర్యాల జిల్లాలోని రామకృష్ణాపూర్ లో నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు కూన్సత్ సంతోష్ రామ్ వారి యొక్క బూతులో జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి 1947 లో స్వాతంత్రం వస్తే తెలంగాణ రాష్ట్రానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17న వచ్చిందని తెలంగాణ రాష్ట్ర పౌరులు అందరూ కూడా బానిస సంకెళ్ళ నుండి విడుదలయ్యారని తెలంగాణని బానిసత్వం నుంచి బయటకు తెచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుమార్, గణేష్,జంగిలి కనకయ్య, బిజెపి నాయకులు పాల్గొన్నారు



## బీసీ నేత ధనుంజయ నాయుడుకు ఘన సన్మానం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 17 హైదరాబాద్ బీసీ నేత ధనుంజయ నాయుడు ని ఘనంగా సన్మానించిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటీ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న ధనుంజయ నాయుడును సిపిఐ రాష్ట్ర కౌన్సిలకు ఎన్నుకోవడం పట్ల సూర్యపేట జిల్లా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో చిలుకూరులో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ..... కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య నేతృత్వం వహించగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కత్తి శ్రీనివాస రెడ్డి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను డాక్టర్ పోలేబోయిన గంగాధర్, కస్తూరి నాగేశ్వరరావు, దుగ్గెబోయిన అంజయ్య కనకారావు మామిడి వెంకయ్య ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 17 హైదరాబాద్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని నిజాం రజాకార్లు వదిలి వెళ్ళలేదు నిజాం రజాకారుల దోపిడీ అరాచకాల నుండి తెలంగాణ ప్రజలను సర్దార్ వల్లభభాయ్ పటేల్ నిర్వహించినటువంటి ఆపరేషన్ ఫోలో ద్వారా నిజాం రజాకార్లు తలొగ్గి హైదరాబాద్ సంస్థానంగా ఉన్నటువంటి తెలంగాణ ప్రాంతాన్ని 1948 సెప్టెంబర్17 నాడు విముక్తి చేయడం జరిగింది. అని అప్పటి పోరాటంలో అమరులైనటువంటి వేలాదిమంది తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరులను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరిగింది. అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి కిసాన్ మోర్చా ని,వర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇర్నర్ల సదానందం మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి ఆచార్య మహిళా మోర్చా అధ్యక్షురాలు వేములపల్లి శ్రీలత బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి సీనియర్ నాయకులు వెలదే సదానందం బొల్లెపల్లి రాజు బయ్య రాజు పీసాల సాంబయ్య జక్కుల మహేందర్ రాచర్ల నరేష్ భూత్ అధ్యక్షులు మాచర్ల స్వామి బయ్య శ్రీనివాస్ కుక్కల కుమారస్వామి పిట్టల స్వామి పోగుల యాదగిరి కోరుకొప్పుల ప్రశాంత్ బత్తిని వీరస్వామి బూర దశరథం కాడబోయిన సునీల్ కొన్నే రాజేందర్ బూర రామనాథం కొన్ని రాజు గోనె రాజు నకాతి యుగంధర్ బలబద్ర దినేష్ ఊకంటి శ్రీనివాస్ రెడ్డి కందికొండ ప్రవీణ్ కందకట్ల దిలీప్ కుక్కల సదయ్య గుండెబోయిన రఘుపతి టెంకురాల రామారావు బలబద్ర సాయిరాం వరికెల రామకృష్ణ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్బీనగర్ లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): ఎల్బీనగర్ నియోజకవర్గం లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ హాజరై విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.

## రెండు లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకోవాలి... రాజగోపాల్ రెడ్డి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 17 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మరొకసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యువతకు దారి చూపించవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని యువతతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం నిలబడలేదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేపాల్ లో ఒక అవినీతి ప్రభుత్వాన్ని కూల్చిన సంఘటన గుర్తు చేసుకోవాలని అది యువతతోనే సాధ్యమైందని ఆయన అన్నారు. యువతకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చకపోతే నేపాల్ లాగా ఇక్కడ యువత తిరగబడడం ఖాయమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు యువత అనుకుంటే ఏదైనా చేస్తుందని నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనగడం సాధించలేదని వారిని గాలికి వదిలేయవద్దని హితవు పలికారు వారికి దారి చూప్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేయడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయా అంశం అయింది.

## న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్ విద్యార్థి గోల్డ్ మెడల్ విజేత మన్విత్..

స్కూల్ యాజమాన్యం మన్విత్ కుటుంబ సభ్యులు ఆనందోత్సవం...



మనస్సాక్షి గొంతుక /బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ రిపోర్టర్ పెల్లిమెల్లి సురేష్..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలో గల న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్ ఐదవ తరగతి విద్యార్థి కే.మన్విత్ ఇటీవల సెప్టెంబర్ 13, 14 తేదీల్లో గచ్చిబౌలిలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మొదటి ఆసియా అంతర్జాతీయ థాయికాండో షిప్ అండర్ 44 కేజీల విభాగంలో నేపాల్ కు చెందిన క్రీడాకారుడితో తలపడి సబ్ జూనియర్ విభాగంలో మన్విత్ బంగారు పధకం సాధించాడు.మార్షల్ ఆర్ట్ సాధన ద్వారా క్రమశిక్షణతో పాటు శారీరక ఆరోగ్య,మానసిక ప్రశాంతత శరీర దృఢత్వం,జ్ఞాపకశక్తి కలుగుతుందని న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్లో పిల్లలకు శిక్షణ ఇచ్చే మార్షల్ ఆర్ట్ కోచ్ బ్లాక్ బెల్ట్ అయిదవ డాన్ మరియు ఇంటర్నేషనల్ థైకాండో కోచ్ కె.పి హనుమంత్ తెలిపారు.తమ విద్యార్థి సాధించిన విజయం పట్ల న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. ఫణి కుమారి తో పాటు మన్విత్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.తమ విద్యార్థులు ఇలాంటి ఎన్నో బంగారు పతకాలు సాధించాలని స్కూలుకి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని స్కూల్ ప్రిన్సిపల్ తెలిపారు.



## సైబర్ క్రైమ్ పై రామగుండం ప్రాజెక్టు

మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా ఎన్టిపిసి.లెవెల్ అంగన్వాడి టీచర్స్ కు అవగాహన చేసివారు వారి గ్రామాలలో సైబర్ క్రైమ్ మోసలకు బాలికకుండా అవగాహన కలిపించాలని గొడవరిఖని సైబర్ క్రైమ్ ఎస్సై కృష్ణ మూర్తి తెలుపటం జరిగింది. ఈ కార్యక్రమం లోఅంగన్వాడీ జిల్లా కో ఆర్డినేటర్ అధికారి అనిల్, రామగుండం ప్రాజెక్ట్ లెవెల్ సీడీపీఓ అలేఖ్య పటేల్, రామగుండం ప్రాజెక్టు లెవెల్ సూపర్వైజర్స్, రామగుండం ప్రాజెక్టు లెవెల్ అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 అత్యంత కీలకమైన రోజు.



మన //సాక్షి //గొంతుక//గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా.మాజీఎమ్మెల్యేలు,కోరుకంటి చందర్,దాసరి మనోహర్ రెడ్డి..తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజు అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్,పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్ర సమితి అధినేత,మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కోరుకంటి చందర్,దాసరి మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొంది,భారతదేశంలో విలీనమైందని గుర్తు చేశారు.నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థవంతమైన నాయకత్వంలో చేపట్టిన చర్యల వల్లే ఈ విలీనం సాధ్యమైందని వారు కొనియాడారు.దేశ ప్రగతికి అడ్డుపడే విభజనవాద ధోరణులను నివారించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.దేశ ఐక్యత,సమగ్రతను చాటి చెప్పడంతో పాటు తాము జాతీయ సమైక్యతకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రజాపాలన కాదు రాచరిక పాలన నడుస్తుంది

### జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జాతీయ సమైక్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆదేశానుసారం ఈరోజు జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాచరిక పోకడల నుండి ప్రజాస్వామ్య పాలన వైపు కదిలి సువిశాలమైన భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు అని,ఆపరేషన్ పోలో పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టి సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్యసహసాలతో భారత సైన్యం సైన్యం చేతిలో నిజాం నవాబ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వతంత్రం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ తెలు రాజు పట్టణ ఉప అధ్యక్షుడు వొళ్ళం మల్లేశం మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు సాగి సత్యం రావు లక్ష్మణ్ రావు జనగాం శ్రీనివాస్ గంగారం గాజుల శ్రీనివాస్ అనురాధ రాజేందర్ గౌడ్ అది రెడ్డి రిజ్వాన్ ప్రశాంత్ రావు గంగారెడ్డి హరీష్ సన్నిత్ గంగిపెల్లి వేణు మాధవ్ ప్రతాప్ విజయ్ చాంద్ ఎతే మాద్ జూనెడ్ ఫహద్ రఘు నాథ్ బాలే చందు అజయ్ కొల్లూరి రవీందర్ నరేష్ మహేష్ ముత్యం వెంకట్ యోహాన్ కిషోర్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# విశ్వ సృష్టికర్త విశ్వకర్మ భగవానుడు

## రాచకొండ యాదగిరి బాబు బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలో బుధవారం విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా మండలంలోని విశ్వకర్మలకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూసకల వృత్తులకు సకల కళలకు సర్వ మానవాళికి అవసరాలు తీర్చిన విరాట్ స్వరూపుడు విశ్వకర్మ భగవానుడు అలాంటి విశ్వకర్మ భగవానుడిని ఆరాధిస్తే ప్రపంచ చలనానికి తోడ్పడే అందరినీ స్మరించుకున్నట్లే అని అన్నారు కష్టజీవులు కర్మవీరులు ధర్మవీరులు మన దైవ స్వరూపులు కమ్మరి కొలిమి కుమ్మరి చక్రం శాలల మగ్గం శరీర కష్టం కుదింపజేసే గొడ్డలి రంభం కొడవలి నాగలి ఇలా సహస్రవృత్తుల సమస్త చిహ్నాలను దేవతల్లో కనిపిస్తాయి ఏ దేవత చేతిలో ఏ పరికరం ఉన్నా ఎవరి చేతిలో ఏ ఆయుధం ఉన్న అవన్నీ విరాట్ విశ్వకర్మ సృజించిన చిహ్నాలే అని మనకు వేదాలు చెబుతున్నాయి అని అన్నారు సకల దేవతలను సృజించి వారికి మహిమాన్విత భవనాలను నిర్మించింది విశ్వకర్మనే అని మనకు పౌరాణిక గ్రంథాలు చెబుతున్నాయి అని అలాంటి విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజన్న ధర్మపురి కన్వీనర్ కొమ్ము రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శిలు పిల్లి శ్రీనివాస్ నడవాల తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ సీనియర్ నాయకులు ధనికుల నవీన్ బరిగల భూమయ్య కొక్కు లక్ష్మణ్ కళ్యాణ్ ఎదులపురం సాయి దూష ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# వివాహిత హత్య కేసులో భర్త అరెస్ట్

మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని// గోదావరిఖని/పెద్దపల్లి, రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వకీల్పల్లి ప్లాట్స్లో చోటుచేసుకున్న భార్య హత్య కేసులో పోలీసులు నిందితుడు పూసల కృపాకర్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని పెద్దపల్లి డీసీపీ పి.కరుణాకర్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్.సోమవారం వెల్లడించారు. మృతురాలు మేడి రమాదేవి ఏ పూసల ప్రశాంతి (38) సున్నాంబట్టి వాడ, మంచిర్యాల జిల్లా. నిందితుడు: పూసల కృపాకర్ తండ్రి ప్రభాకర్ (45) గోలుస్మిత్, జైపూర్ మండలం, ప్రస్తుతం వకీల్పల్లి ప్లాట్స్, రామగిరి. డీసీపీ కరుణాకర్ వివరాల ప్రకారం, రమాదేవి, కృపాకర్ దంపతులు 13 ఏళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలతో సంతోషంగా జీవనం సాగించారు. అయితే, ఏడాది నుంచి వీరి మధ్య విభేదాలు పెరిగి వేర్వేరుగా జీవించడం మొదలుపెట్టారు. ఆదివారం రమాదేవి భర్త ఇంటికి వెళ్లడంతో, దంపతుల మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహంతో కృపాకర్ భార్యపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి తల, మెడ, కడుపు, తుంటి మీద పొడవడంతో రమాదేవి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎసిపి మడత రమేష్, రామగిరి ఎస్ఐలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా లద్నపూర్ వద్ద కృపాకర్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో ఉపయోగించిన హీరో హెరీండా సీడీ 100 స్ స్ బైక్ (ఏపీ 15 2008), హత్యకు ఉపయోగించిన కత్తి ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మిగిలిన అత్తమామలను కూడా త్వరలో అరెస్ట్ చేస్తామని డీసీపీ తెలిపారు.

# ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ధర్మమే తన ఊపిరిగా జీవిస్తున్న దేశ హితమే తన అభిమతంగా నిరంతరం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుభారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో ప్రాథమిక ప్రజా వైద్యశాల నందు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం 75వ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి మోడీకి బోనకల్ మండల బిజెపి కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేయడమైనది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి జంపాల రవి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్ బాబు, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురామ,ఓబిసి మండల అధ్యక్షుడు మరిదు పరశురాముడు,బిజెపి నాయకులు బోయినపల్లి గోపాల్,బి రామారావు,బెజవాడ నాగ శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# సోచ్ సంస్థకి షైన్ స్కూల్ విద్యార్థుల ఆర్థిక సాయం.



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో గల షైన్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులు మరియు సిబ్బంది మరొక్క సారి వాళ్ళ విశాల హృదయాన్ని చాటుకున్నారు.సోచ్ అనే సంస్థ కేవలం అంధుల కోసం స్థాపించింది.ఈ నెల 4వ తారీకు నాడు ఆ సంస్థ వారు షైన్ స్కూల్లో ఒక ఇన్స్పిరేషనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.వారికి షైన్ స్కూల్ విద్యార్థులు వారి సహాయర్థం 25,000 రూపాయలు అందించారు.ఈ సందర్భంగా షైన్ స్కూల్ కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుల పట్లే కాకుండా విశాలమైన మానవత దృక్పథం కలిగి ఉండడం చాలా సంతోషాన్ని కలిగించిందని,ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని,అందుకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా,డైరెక్టర్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపాల్ ఎ శ్వేత,అడ్మినిస్ట్రేషన్ పి నాగేశ్వరావు,ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చెక్కులు మంజూరు చేపించినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పురపాటు రాజిరెడ్డిమాజీ సర్పంచ్ శనిగారపు మల్లేశం మాజీ ఎంపీటీసీ లంబ లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ మండల్ నాయకులు కిష్టం పేట్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాజిరెడ్డి తిరుపతి రెడ్డి రామ్ రెడ్డి పొన్నం రాజలింగు నాగుల దేవేందర్ లక్ష్మీనారాయణ గడ్డం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# హెల్తీ ఉమెన్ ఎంపవర్ ఫ్యామిలీ కార్యక్రమం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల పట్టణంలో మాతా శిశు ఆసుపత్రిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రత్యేకంగా చేపట్టినస్వస్థ నారి ససక్త పరివార్ అభియాన్ (హెల్తీ ఉమెన్ ఎంపవర్ ఫ్యామిలీ కాంపెయిన్) బుధవారం ప్రారంభం చేశారు పోషణ మాసం పోస్టర్ ఆవిష్కరణ చేసి,ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని ప్రతిజ్ఞ చేసినరు.ఈ కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ డి.ఎం.హెచ్.ఓ ప్రమోద్,మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి డా నరేష్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శ్రీనివాస్,సూపరిండెంట్ కృష్ణ మూర్తి,అర్ ఎం ఓ సుమన్, గీతిక, ఏవో శ్రీనివాస్, టీఎంసీ రజిత,వైద్యులు,వైద్య సిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రము లో భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకల ను బిజెపి బచ్చన్నపేట మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆద్వర్యం లో మండల కేంద్రము లో ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రము లో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది అని అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశ అధినేతలు కూడా నరేంద్ర మోడీ ని వారి దేశ అత్యున్నత పురస్కారంతో గౌరవించారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి మండల ఉపాధ్యక్షులు రా పెల్లి చక్రపాణి. సీనియర్ నాయకులు కూరెళ్ల వెంకట్ రెడ్డి, దొంతుల చంద్రమౌళి, నగేష్, వెంకట్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సంఘం వైస్ చైర్మన్ బేజాడి సిద్దులు, ప్రధాన కార్యదర్శులు మిన్నలాపురం జలంధర్, గద్ద రాజు, రమేష్ బీజేవైఎం ఉపాధ్యక్షులు గణేష్ నాయకులు కేశయ్య,కనకయ్య, కృష్ణ,రాము,దాసారం భాస్కర్, కిషన్, తిరుపతి, మల్లేష్,భాస్కర్,రాంబాబు, బాలరాజు, కర్ణాకర్,సాయి, రోహిత్, చంద్రం, ఇతరులు పాల్గొన్నారు.

# “స్వస్తినారి సశక్తు పరివార అభియాస్”





మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యం, కుటుంబ సదృఢత, సశక్తీకరణ పై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజం బలంగా నిలవాలంటే మహిళలు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, అందుకోసం ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు.తరువాత ఆసుపత్రి వసతులను పరిశీలించిన ఎంపీ వంశీకృష్ణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న నూతన భవన నిర్మాణ పనులను కూడా పరిశీలించి, వాటి పురోగతి గురించి కలెక్టర్ను అడిగి తెలుసుకున్నారు.జిల్లా సమస్యల పరిష్కారంలో తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కలెక్టర్కు ఎంపీ స్పష్టం చేశారు.కార్యక్రమంలో అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
గురువారం18
సెప్టెంబర్ 2025

# రైతులు పెద్ద ఎత్తున ఆదరిస్తున్న ప్రదీప్ పత్తి విత్తనాలు...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 17 హైదరాబాద్ వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కోనాపురం గ్రామంలో ఆధ్యా సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ప్రదీప్ పత్తి రకమును ఈరోజు వర్ధన్నపేట రైతు ఆకుల రామచంద్రు పొలంలో ప్రదీప్ పత్తి రకాన్ని రైతులకు చూపించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆధ్యా సీడ్స్ కంపెనీ రివిజనల్ మేనేజర్ ఉపేందర్ మాట్లాడుతూ ఆధ్యా సీడ్స్ వారి ప్రదీప్ పత్తి కాయలు పెద్ద సైజు దగ్గర దగ్గర కాపు చెట్టుకు 72 నుండి 85 కాయలు పత్తి కాయకు 5 పచ్చికలుంటాయి పత్తి తీయడం సులువుగా ఉంటుంది. ఈ ప్రస్తుత వాతావరణం లో కూడా బెట్టను తట్టుకొని ఇన్నికాయలు కాయడం వల్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.కావున రైతులు మేలైన పత్తి విత్తనాలను ఎంచుకోవాలని రివిజనల్ మేనేజర్ ఉపేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏరియా సేల్స్ మేనేజరు బలవంతుల రాజు జనగం సేల్స్ ఆఫీసర్ నాగరాజు పరకాల జూనియర్ సేల్ ఆఫీసర్ రాహుల్ మరియు వివిధ గ్రామాల నుండి 214మంది రైతులు పాల్గొనడం జరిగింది.

# మార్షల్ ఆర్ట్స్ లో గోల్డ్ మెడల్ గెలుచుకున్న మన్విత్..

కుమారుడి విజయాన్ని ఆనంద ఉత్సవాల నడుమ ఆస్వాదిస్తున్న తల్లిదండ్రులు స్వేత, శ్రవణ్ కుమార్ ...



మనస్సాక్షి గొంతుక /బాచుపల్లి/తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ రిపోర్టర్ పెల్లిమెల్లి సురేష్..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని క్రాంతి నగర్ కాలనీలో గల న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్ ఐదవ తరగతి విద్యార్థి కే.మన్విత్ ఇటీవల సెప్టెంబర్ 13,14 తేదీల్లో గచ్చిబౌలిలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన మొదటి ఆసియా అంతర్జాతీయ థాయికాండో ఛాంపియన్ షిప్ అండర్ 44 కేజీల విభాగంలో నేపాల్ కు చెందిన క్రీడాకారుడితో తలపడి సబ్ జూనియర్ విభాగంలో మన్విత్ బంగారు పధకం సాధించాడు.మార్షల్ ఆర్ట్ సాధన ద్వారా క్రమశిక్షణతో పాటు శారీరక ఆరోగ్య,మానసిక ప్రశాంతత శరీర దృఢత్వం,జ్ఞాపకశక్తి కలుగుతుందని న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్లో పిల్లలకు శిక్షణ ఇచ్చే మార్షల్ ఆర్ట్ కోచ్ బ్లాక్ బెల్ట్ అయిదవ డాన్ మరియు ఇంటర్నేషనల్ థైకాండో కోచ్ కె.పి హనుమంత్ తెలిపారు.తమ విద్యార్థి సాధించిన విజయం పట్ల న్యూ ఏజ్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్. ఫణి కుమారి తో పాటు మన్విత్ తల్లిదండ్రులు స్వేత,శ్రవణ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.తమ విద్యార్థులు ఇలాంటి ఎన్నో బంగారు పతకాలు సాధించాలని స్కూలుకి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని స్కూల్ ప్రిన్సిపల్ తెలిపారు.



# తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్

మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని// రామగుండం కార్పొరేషన్ ఏరియా.తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్ ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ నియమించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేశ్ తదితరులు పాల్గొన్నారు ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో కమిటీలు వేసి కార్యకర్తల్ని నియమించి బిసి ప్రజా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని ముఖ్యంగా మహిళలకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుద్ది అని ఆయన అన్నారు...



# రక్తదాన శిబిరం నిర్వహించిన బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు శంకర్‌పల్లి పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం హాజరై వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా దేశ అభివృద్ధికి పాటుపడుతున్న మహానీయుడని కొనియాడారు. సింధూర ఆపరేషన్ చేపట్టి భారతదేశం యొక్క తడాఖాను పాకిస్థాన్ కు చూపించారని చెప్పారు. మోదీ 100 సంవత్సరాలు జీవించి దేశానికి మరిన్ని సేవలు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, ప్రతాప్ రెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నర్సింహ, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్, మండల బిజెపి అధ్యక్షులు లీలావతి భయానంద్, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, రామ్మోహన్, వీరప్ప, రాజేష్ గౌడ్ పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రంలో ప్రపంచ సృష్టికర్త విశ్వ కర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రిజిస్ట్రేషన్ నెంబర్ 329/ 2021 ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాన్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రావుట్ల వెంకటాచారి,ప్రధాన కార్యదర్శి తాటికొండ విసిగ్నాచారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.విశ్వకర్మ భగవాన్కి విశ్వబ్రాహ్మణ మండల పురోహితులు మోడేపల్లి రామకోట చారి వజ్రాల రాధ కృష్ణమాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి దేవరకొండ రమాదేవి జెండా ఆవిష్కరణ గావించారు. అనంతరం 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తారని,సృష్టికి మూలమైన విశ్వకర్మ భగవానుని ఐదు వృత్తుల వారు తమ కుల దైవంగా కొలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాటికొండ రవి చారి,జిల్లా నాయకులు పోడకండ్ల తుకారం చారి,జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి,మండల గౌరవ అధ్యక్షుడు చిట్యాల రాజయ్య చారి,మండల నాయకులు రావుట్ల లక్ష్మీనారాయణ చారి,మహిళా మండల అధ్యక్షురాలు చిట్టి నోజు కళ్యాణి, ప్రధాన కార్యదర్శి, పంతంగి రమాదేవి,మండల నాయకురాలు చిట్టోజు దుర్గ,అన్ని గ్రామాల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండా ఎగరవేస్తున్న కాశీనాథ్



సెప్టెంబర్17మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినం సందర్భంగా ఆత్మకూర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గజరాజ్ కాశీనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది, అదేవిధంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఆత్మకూర్ కేంద్ర వైద్యశాల యందు మొక్కలను నాటడం జరిగింది,అలాగే వైద్యం కోసం వచ్చిన వారికి పండ్లను పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొబ్బల ఇంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాగటి మత్స్యగిరి గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అంబోజు అంజయ్య,బీజేవైఎం మండల అధ్యక్ష కార్యదర్శులు పైల్ల ప్రశాంత్,లోడి మహేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా మాజీ అధికార ప్రతినిధి మజ్జిగ నరేష్,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్,యాస వెంకట్రెడ్డి,బిజెపి కిసాన్ మోర్చా నాయకులు భీమిడి తిరుమల్ రెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి,మండల నాయకులు పరకాల రాంబాబు గౌడ్,ఎండి అబ్బాస్,బబ్బురి శివలింగం గౌడ్,గడ్డం స్వామి గౌడ్, బండారు సాయి తదితరులు పాల్గొన్నారు,

# పల్లెర్ల గ్రామానికి ఎస్ సి రిజర్వేషన్ ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

సెప్టెంబర్17మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో దళిత బహుజన యువ నాయకులు మేడి శ్రీనివాస్ రాబోయే సర్పంచ్ ఎన్నికల బరిలో పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది,ఇప్పటికే మేడి శ్రీనివాస్ సోషల్ మీడియాలో సర్పంచ్ గా పోటీ చేస్తున్న సహకరించాలని పోస్టులు పెట్టిన విషయం అందరికి తెలిసిందే,ఈ సందర్భంగా దళిత యువ నేత మేడి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ పల్లెర్ల గ్రామంలో గత 10 ఏండ్ల పైనుంచి జనరల్ రిజర్వేషన్ లో ఉండడం వలన దళితులకు పోటీ చేసే అవకాశం లేకుండా పోయిందని,ఈ సారైనా ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని ఎంతో రాజకీయ చైతన్యం కలిగిన పల్లెర్ల గ్రామానికి దళితుణ్ణి సర్పంచ్ గా పనిచేసే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు,



# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ

సెప్టెంబర్17మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని,జాతీయ జెండా ఆవిష్కరణ,మండల



కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి జెండా ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడిగే నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్లు నోముల వెంకట్ రెడ్డి,ఎగ్గిరీ యాదగిరి, బీసీ సెల్ అధ్యక్షుడు కట్టేకోల హనుమంతు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ యూసుఫ్ నాయకులు తండ శ్రీశైలం,నాగం లక్ష్మారెడ్డి, పరకాల అంజయ్య,ఎద్దు వెంకన్న,బొంత అంజయ్య, దొంతరబోయిన భాస్కర్,కోరే మల్లేష్,ఉగ్గె నరేష్,కానుకుంట్ల యాదగిరి,ఎలగందుల శ్రీనివాస్,పంజాల సత్తయ్య,పరకాల భాస్కర్, వస్తుప్పల ఎల్లయ్య,ఎడ్ల మోహన్ రెడ్డి,రాగటి యాదగిరి,ఎండీ మజీద్, దబ్బేటి రాములు,దబ్బేటి లక్ష్మణ్,తొండల అనిల్,కొంగరి సాగర్ తదితరులు పాల్గొన్నారు,



# పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన...

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్లిపేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు.రైతాంగం,కూలీలు భూమి కొరకు,భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి,నిజాం ప్రభుత్వ సాయుధ రజాకార్లను ఎదురించారని,నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ,ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు.ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు,కొమరం భీమ్,దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు.మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో, రజాకార్లకు వ్యతిరేకంగా, వీరొచితంగా జరిగిన పోరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు,రామ్ చందర్ రావు,శీలం సిద్ధారెడ్డి,నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ,వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని,ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సిపి సునీల్ దత్,అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ,పి శ్రీనివాస రెడ్డి,ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య,డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్,డిఆర్ఓ ఏ పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు,ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు,పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి ఆర్థిక సహాయం అందజేసిన కొప్పుల హరిదీప్ రెడ్డి

సెప్టెంబర్17మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఏం)మండల పరిధిలో పలు గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలకు,అలాగే వైద్య ఖర్చుల నిమిత్తం



పంజాల జ్యోతికి 10000/- రూపాయలు ఆర్థిక సహాయం,కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ,ఆర్థిక సహాయం అందజేశారు,సహాయం పొందిన వారు రాఘవాపురంలో సామ వెంకట్ రెడ్డి మృతి చెందారు, వారి కుటుంబానికి 5000/- పోతిరెడ్డిపల్లి లో ఎర్ర నరేందర్ రెడ్డి మృతి చెందారు,వారి కుటుంబానికి 10000/- కూరెళ్ళలో కప్పల సువర్ణ మృతి చెందారు,వారి కుటుంబ సభ్యులకు 5000/- ఆత్మకూరు ఇందిరానగర్ లో గట్టు నరసింహ మృతి చెందారు వారి కుటుంబానికి 5000/- రూపాయలు అందజేశారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:..జెండా ఎగరేసిన గుర్రంపోడు బీజేపీ మండల అధ్యక్షుడు మామిడి వినోద్ కుమార్.. గుర్రంపోడు మండల కేంద్రంలో గుర్రంపోడు బిజెపి అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది.అదేవిధంగా భారతదేశ ముద్దుబిడ్డ విశ్వ గురువు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముసుగు పృద్వి,జినుకల వెంకటేష్ మండల సీనియర్ నాయకులు తేలుకుట్ల రవికుమార్ మండల ఉపాధ్యక్షులు గోగుల రవి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వెంకటాపురం శ్రీను, బూతు అధ్యక్షులు మామిడి నాగరాజు, కొట్ట నరేష్ వెంకటేష్, గిరి పరశురాములు, చంద్రమౌళి, కిరణ్, వంశీ, ప్రవీణ్, వాకిటి శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమస్యలపై యుద్ధభేరి




మన సాక్షి గొంతుక.హైదరాబాద్ : విద్యార్థి సమస్యలపై యుద్ధభేరి మోగించేందుకు తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్, అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యలు రోజురోజుకీ మరింత తీవ్రమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలలు కేవలం బోర్డుల మీదే నిలబడి ఉన్నాయే తప్ప నేలమీద మాత్రం మౌలిక వసతుల లేమితో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతి మండలంలో నియమిత విద్యాధికారి నియామకం జరగాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలు భవనాల కొరతతో నడుస్తున్నాయని, ఇంగ్లీషు మాధ్యమం పేరుతో సీబీఎస్ఈ స్థాయి విద్య అందిస్తామన్నది కేవలం మాటల్లోనే నిలిచిపోయిందని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యం లేక చదువుకు అంతరాయం కలుగుతోందని, బడులలో ఉపాధ్యాయుల కొరత విద్యా నాణ్యతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం, అధికారులు ఆటలాడటాన్ని సహించబోమని, సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్ పి) కోశాధికారిగా శంకర్‌పల్లి యువకుడు కలివేముల మధుబాబు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్ పి) కోశాధికారిగా శంకర్‌పల్లి యువకుడు కలివేముల మధుబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా నియామక పత్రం మధుబాబు అందుకున్నారు. మధుబాబుతో పాటు రాష్ట్ర కార్యవర్గం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదం రజిని కుమార్ యాదవ్, సుదగాని హరి శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు వట్టే జానయ్య యాదవ్, సంగం సూర్యారావు, పల్ల బోయిన అశోక్ ముదిరాజ్, జ్యోతి సండాల్, వేములవాడ మదన్ మోహన్ చారి, లింగాల గంగాధర్, ఉప కోశాధికారి కొకలకొండ మనోజ్, కార్యదర్శులు భావన వెంకట్, నగేష్ ముదిరాజ్, శంకర్, ప్రసన్నకుమారి, అఖిల్ పాషా, శివవీర్ రెడ్డి, ప్రవీణ్ గద్వాల్, రమేష్ యాదవ్ (సంగారెడ్డి) వీరంతా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరందరికీ తీన్మార్ మల్లన్న నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కోశాధికారి కలివేముల మధుబాబు మాట్లాడుతూ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీని ముందుండి నడిపిస్తానని హామీ ఇచ్చారు. పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేశారు. తనను కోశాధికారిగా నియమించినందుకు గాను ఎమ్మెల్సీ, పార్టీ చీఫ్ తీన్మార్ రాష్ట్ర కార్యవర్గానికి మధుబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గంలో శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన యువకుడు మధుబాబుకు చోటు లభించడంతో పట్టణంలోని మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతున్నారు.

## మహేశ్వరంలో 75 మంది యువకులు రక్తదానం



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండలం లో మహా రక్త దాన శిబిరన్ని బీజేపీ మండల అధ్యక్షులు యదేశ్ , యువమోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది..విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని



గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, మన ప్రధాని నరేంద్ర మోదీ , జన్మదినం సందర్భంగా అతి ఘనంగా రక్త దాన శిబిరన్ని అతి ఘనంగా నిర్వహించడం జరిగింది.75 వ జయంతి ని పురస్కరించుకొని 75 మంది యువకులు రక్తదానం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులు గా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జి అందేలా శ్రీరాములు ,సేవా పక్వడా జిల్లా కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్ , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ ,మహేశ్వరం మండల సేవా పక్వడా కన్వీనర్ మాధవ చారి , సహ కన్వీనర్ యాదయ్య గౌడ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ ,దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముత్యం ,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్ , గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్య నాయక్ , బీజేపీ సీనియర్ నాయకులు అశోక్ ,శ్రీధర్ రెడ్డి , హన్మంతు నాయక్ , నాగరాజు ,మాజీ సర్పంచ్ లు రఘుపతి , శంకర్, శ్రీనివాస్ , ఎంపీటీసీ కృష్ణ నాయక్ , యువమోర్చ నాయకులు రఘు గౌడ్ , ప్రకాష్ మాధవ్, ఉపేందర్, చింటూ మరియు బూత్ అధ్యక్షులు బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది..



## అంగరంగ వైభవంగా రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 17 హైదరాబాద్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తనయుడు బీఆర్ఎస్ పార్టీ కేశంపేట్ మండల్ మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకి హాజరై హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణ, ప్రత్యేక నాయకత్వశైలితో రాజకీయాలలో రాణిస్తూ ప్రజా సేవ చేస్తున్న రవీందర్ యాదవ్ రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టి ప్రజా సంక్షేమానికి పాటుపడాలని ఈ సందర్భంగా నేతలు ఆకాంక్షించారు. నేటితరం యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని, ఎన్ని కష్టాలు ఎదురైనా నమ్మిన వాళ్లకోసం నాయకుడు రవీందర్ యాదవ్ అని కొనియాడారు. భగవంతుని కృప ఆయనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్ పోకు రావాలని కేఎల్ఆర్ కు ఆహ్వానం

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటోట్రేడ్ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. తుక్కుగూడ కార్యాలయంలో... హైదరాబాద్ ఫోటో ఎక్స్ పో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను కేఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటో, వీడియో గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు.ఈనెల 19,20,21 తేదీల్లో నార్సింగి ఓం కన్వెన్షన్ జరిగే వర్క్ షాపులో ఫోటోగ్రఫిలో వచ్చే ఆధునాతన మార్పులను వివరిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అంతకు ముందు... బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో ఈనెల 22 నుంచి 27వరకు జరిగే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా వేదపండితులు కిచ్చెన్నగారికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక

గురువారం18 సెప్టెంబర్ 2025



## వ్యవసాయ కార్యాలయం వద్ద ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ వైస్ చైర్మన్ యాదయ్య తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ యాదయ్య వెంకటరెడ్డి పాండురంగారెడ్డి ప్రశాంత్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి సురేందర్ యుగేందర్ గౌడ్ పుష్ప దర్శన్ జావిద్ బిక్షపతి ఏఎంసీ సెక్రటరీ సుజాత ఏడిఏ సుధారాణి ఎం ఏ ఓ నాగమణి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ



మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్, ప్రతినిధి:మహమ్మదాబాద్, సెప్టెంబర్ 17, 2025: మహమ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోని ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈ వేడుకలు అధికారికంగా జరిగాయి. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ రోజును జరుపుకోవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి అని, ఈ రోజు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ద్వారా యువత దేశభక్తిని, బాధ్యతను పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇదే విధంగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ శేఖర్ రెడ్డి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ పతాకానికి వందనాలు అర్పించారు.మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కూడా విమోచన దినోత్సవ వేడుకలు జోరుగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశభక్తి గీతాలు ఆలపిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు ఈ సందర్భంగా దేశభక్తి స్ఫూర్తిని ప్రదర్శిస్తూ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ వేడుకలలో వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని జాతీయ పతాకానికి వందనాలు అర్పించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రం యొక్క చారిత్రక విజయాన్ని, స్వాతంత్ర్య స్ఫూర్తిని పునరుద్ఘాటించారు.తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తిని, ఐక్యతను మరింత బలోపేతం చేశాయి.

## భూమి సమస్య గురించి ప్రెస్ క్లబ్ ని ఆశ్రయించిన రైతు




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపూడ్ మండలంలోని ఆములూరు గ్రామానికి చెందిన వేముల లింగయ్య, చేపూరు శివారులో గల తన భూమి 1334 సర్వే నెంబర్ గల ఒక ఎకరం 25 గుంటలు తన భూమి మిస్సయిందని, ప్రెస్ క్లబ్ ని ఆశ్రయించగా, ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సమస్యపై ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లగా వివరాలు సేకరించి బాధితుడికి న్యాయం చేస్తానని ఎమ్మార్వో శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రెస్ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొచ్చిన యెడల తగు న్యాయం చేస్తామని తెలిపారు



## విశ్వకర్మలకు ప్రత్యేక పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలి

మన సాక్షి గొంతుక న్యూస్: మంచిర్యాల మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ మహోత్సవాల లో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కస్తూరి శ్రీనాథ్ చారి పాల్గొన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బి.సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ మహోత్సవాలను జరపడం అభినందనీయమని పేర్కొంటూ, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా, గత ఎన్నికల సమయంలో విశ్వకర్మలకు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి మండలకేంద్రంలో ప్రత్యేకంగా "పారిశ్రామిక వాడలు" ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కమ్మరులకు వెల్డింగ్ షాపులు, వడ్రంగులకు కర్ర ఫర్నిచర్ పరిశ్రమలు, కంచరులకు ఇత్తడి%-%రాగి పరిశ్రమలు, శిల్పులకు గ్రానైట్ పరిశ్రమలు, స్వర్ణకారులకు బంగారు ఉత్పత్తుల మార్కెట్ కల్పించాలని సూచించారు. దీంతో విశ్వకర్మల ఉపాధి, ఆర్థికాభివృద్ధికి మార్గం సుగమమవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ చారి, కోశాధికారి అబ్బోజు నాగరాజు, సభ్యులు గొల్లపెల్లి భగవాన్ చారి తదితర నాయకులు, విశ్వబ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విరాట్ విశ్వకర్మ వేడుకలలో పాల్గొన్న దంతోజి నరసింహా చారి

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రాచులురు గ్రామంలో.. డైనమిక్ లీడర్ దంతోజి నరసింహా చారి మాట్లాడుతూ... విశ్వకర్మ భగవానుడు వేదాలలో ప్రపంచ సృష్టికర్త, దేవశిల్పి, విశ్వనిర్మాతగా వర్ణించబడ్డారు. ఆయన్ని విశ్వకర్మ (అంటే విశ్వాన్ని నిర్మించేవాడు) అని పిలుస్తారు. ఋగ్వేదం (రిజివేద)ఋగ్వేదంలో విశ్వకర్మ సూక్తం (10వ మ???లము, 81%-%82 సూక్తాలు) విశ్వకర్మునికి అంకితమైంది.ఆయన్ని "విశ్వకర్మణే పూరుషాయ" అని పిలుస్తూ, సర్వవిశ్వానికి మూలకారణం, దేవతల పితామహుడుగా గౌరవించారు.వేదం ఆయన్ని ఒకే ఒక సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వకర్త అని పేర్కొంటుంది.కాబట్టి, వేదాలు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని సర్వకార్యాల మూలకర్త, విశ్వనిర్మాణ శిల్పి, దేవతలకన్నా పై స్థాయిలో ఉన్న మహా శక్తిగా ప్రతిపాదిస్తున్నాయి.

## యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహణ




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు చింతకాని పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఐ సువర్ణ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు డ్రగ్స్కు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు నిర్మించాలని సూచించారు.అదేవిధంగా మరొక అతిథి చింతకాని పిహెచ్సి డాక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు గురువులు మాటలు పాటిస్తూ ఉన్నత శిఖరాన్ని అధిరోహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ జి మల్లయ్య కళాశాల అధ్యాపకులు వరప్రసాద్ అయుబు,కృష్ణార్జున,వెంకటరెడ్డి విజయ్,రాంబాబు,నాగేశ్వరరావు ఐలేశ్వర్,శ్రీనివాసరావు, వీరాంజనేయులు,ఉష,వేణుగోపాల్ పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్ర ఎనముల రేవంత్ రెడ్డి మరియు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.. నియోజకవర్గంలోని అర్నకొండ గ్రామం నుంచి మల్యాల క్రాస్ రోడ్ వరకు సింగల్ రోడ్డు 35 కిలోమీటర్లు కలదు.దీనిని డబుల్ రోడ్డు గా విస్తరించడానికి 50 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు గాను ఈ కార్యక్రమం నిర్వహించి ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ , దారం ఆదిరెడ్డి, వెలుమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, తొట్ల చంద్రశేఖర్ మ్యక లక్ష్మణ్, ఆగంతపు వంశీధర్, వీరబత్తిని ప్రసాద్, దిండు ప్రవీణ్, ఎండిఇమామ్,ముత్యాలనరసింహారెడ్డి,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్ , మిలిటరీ శ్రీనివాస్ , కటుకూరి తిరుపతి, పొన్నం మల్లేశం, చెట్టుపల్లి నరేష్ , జంగిలి హనుమంతు, తీపి రెడ్డి కిషన్ రెడ్డి, గుర్రం వెంకన్న , షేక్ హుస్సేన్, నక్క అనిల్ , బండి రవి, బాలే శ్రీనివాస్, నల్లపు మల్లేశం, నరసయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ పూజ వేడుకలు

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:) రంగారెడ్డి



జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో...జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ బుధవారం విశ్వకర్మ మనుమయ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ పూజ మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కడారి జంగయ్య యాదవ్ మద్ది కరుణాకర్ రెడ్డి కబడి చైర్మన్ ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి సిహెచ్ మహేందర్ రెడ్డి పులిగిల్ల గోవర్ధన చారి కటికల శ్రీహరి విద్యాసాగర్ రెడ్డి తుమ్మలూరు సెక్రటరీ అలివేలు ఏఎస్ఐ రమేష్. ఎం.డి. మెహబూబ్, అలాగే ఇతరులు ప్రముఖులు భక్తులు గ్రామస్తులు నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి అన్న ప్రసాద దాతలుగా వేములకొండ కృష్ణాచారి వేములకొండ కలమ్మ పాలోజు కుమార చారి పాలోజు సంధ్య ఉన్నారు ఇట్టి కార్యక్రమం సంఘం అధ్యక్షుడు పాలోజు శంకరాచారి ప్రధాన కార్యదర్శి వేములకొండ ప్రసాద్ చారి ఉపాధ్యక్షుడు పాలోజు అశోక్ చారి కోశాధికారి పాలోజు వీరాచారి ప్రచార కార్యదర్శి పాలోజు యాదయ్య చారి అధ్యక్షుడు పాలోజు రవీందర్ చారి పాలోజు కృష్ణ చారి వేములకొండ బాలా చారి పాలోజు మధు చారి పాలోజు శివచారి, పాలోజు మాధవాచారి మరియు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

## సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించిన శ్రీరాముల యాదవ్



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మండల కేంద్రంలోని సుల్తానపూర్ గ్రామ ప్రజలకు శుభవార్త!గత 6 సంవత్సరాలుగా అందుబాటులో లేని ఆర్టీసీ బస్సు సౌకర్యం ఈ రోజు నుండి తిరిగి ప్రారంభమైంది.ఈ బస్సు ప్రారంభం కోసం గ్రామ ప్రజల తరపున అనేకసార్లు ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా 10 రోజుల క్రితం మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు మిదని డిపోను అధికారులతో మాట్లాడి గ్రామ ప్రజల అవసరాన్ని వివరించారు. దాని ఫలితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది.అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో రాళగుండం రామకృష్ణ రెడ్డి ప్రత్యేక చొరవ ఎంతో కీలకమైంది. ఆయన నిరంతర కృషి, పట్టుదల వల్లే ఈ రోజు సుల్తానపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు తిరిగి వచ్చింది.గ్రామ ప్రజల తరపున అందరికీ కృతజ్ఞతలుతెలుపుతున్నాము ముఖ్యంగా మిదని డిపో మేనేజర్ కి, ఈ సౌకర్యం కల్పించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.సుల్తానపూర్ ప్రజల సౌలభ్యం కోసం ఇది ఒక పెద్ద విజయం!


# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం





తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 17తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తొలి తరం జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డితిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ 2వ తారీకు వరకు బిజెపి పార్టీ తలపెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు త్యాగధనుడు నిర్భయ జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా పది రోజులపాటు జరపతల పెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా షోయబుల్లాఖాన్ సొంత గ్రామం లో తొలితరం పాత్రికేయుడు అయినందున ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాలను ఇక్కడ నుంచే మొదలుపెట్టడం జరిగింది అని స్వయబుల్లాఖాన్ మొట్టమొదటిసారిగా ఇమ్రోజనే పత్రికా వ్యవస్థను స్థాపించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని రజాకారుల దురగాతాన్ని తన కలం ద్వారా గళం ఇప్పి ప్రపంచానికి తెలియజేసిన తొలి తరం పాత్రికేయుడు అలాంటి పాత్రికేయులు గ్రామంలో నుండి ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం మాకు ఎంతో గర్వకారణం ఉందని కొండపల్లి లక్ష్మారెడ్డి అన్నారు నైజాం నవాబు పాలన మాకొద్దు అంటూ మొట్టమొదట గలమెత్తిన ఏకైక పత్రిక ధీరుడు షోయబుల్లాఖాన్ రజాకారులకు వ్యతిరేకంగా తన ఇమ్రోస్ అనే పత్రిక ద్వారా వ్యతిరేక కథనాలు రాసినందుకు అత్యంత కిరాహితకంగా హైదరాబాద్ మహానగరంలో హింస పెట్టి చంపడం జరిగింది ఇలాంటి ఎంతోమంది నాయకులు తమ ప్రాణాలకు తెగించి తెలంగాణ వాదాన్ని వినిపించింది నారు కాబట్టే ఈరోజు తెలంగాణ ఇంత పటిష్టంగా హైదరాబాద్ మహానగరంతో దివ్య ప్రమాణంగా వెలుగొందుతున్నది అలాంటి త్యాగధనుల మూలంగా హైదరాబాద్ మహానగరానికి విమోచన కలిగింది దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు విమోచన దినోత్సవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17న ఆనాటి నుండి ఈనాటి వరకు జరుపుకోవడం జరుగుతుంది కొంతమంది మిడిమిడి జ్ఞానంతో సెప్టెంబర్ 17 అంటే ఏదో పార్టీలకు ఖచ్చితంగా జరుపుతున్నారు అనే ఆలోచనలో ఉన్నారు తప్ప నిజమైన భావన తెలుసుకోలేక తప్పుడు తప్పుడుగా మాట్లాడుతున్నారని శ్రీధర్ రెడ్డి అన్నారు ఎందరో త్యాగధనుల ఫలితంతో ఏర్పడిన తెలంగాణ హైదరాబాద్ అది విలీనమైనది కాదని హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది కనుకనే దానిని తెలంగాణ విమోచన దినోత్సవం గా జరుపుకుంటున్నామని అన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేంద్రరావు. జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి.వేణుగోపాల్ రెడ్డి.పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి.జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ కిసాన్.మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్. జిల్లా యువమోర్చా అధ్యక్షులు అనంత ఉపేందర్. నేలకొండపల్లి మండల అధ్యక్షులు పార్వతి సుధాకర్.కూసుమంచి మండల అధ్యక్షురాలు పుణ్యవతి. జిల్లా నాయకులు ఎల్లారపు హత్య నాయక్.అంకతి పాపారావు. చంద్రశేఖర్. మల్లారెడ్డి. మండే కృష్ణారావు. మండల నాయకులు నల్లగట్టు శ్రీనివాస్. మెట్టు ఆంజనేయులు.మోటమారి లింగయ్య.సందీప్ మహేష్ .బిక్షం.వీరభద్రం.తదితరులు పాల్గొన్నారు

# రేవూరి ప్రకాష్ రెడ్డిని విమర్శించడం చల్లా కు సరికాదు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 17 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత 2023 డిసెంబర్ 7న ప్రారంభమైన ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యంలో మొదటిగా స్వేచ్ఛ స్వాతంత్ర్యం,ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యత ఇచ్చిందని టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ అన్నారు,బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించడం సరికాదన్నారు, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయిందని, ఇప్పుడిప్పుడే గాడినపడుతోందని అశోక్ పేర్కొన్నారు,పదేళ్లలో ప్రజలకు ఏమీ చేయకపోగా రాష్ట్రాన్ని దొంగల్లా దోచుకొని దయ్యాల్లా వికటాట్టహాసం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పరకాల నియోజవర్గం రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజవర్గ ప్రజలకు కాంగ్రెస్ పథకాలు, రైతు సంక్షేమ పథకం, జిల్లాలో ఈ పథకం కింద 1,57,000 మంది రైతులకు రూ, 165 కోట్లు బ్యాంకు కథలో నేరుగా జమ చేశారు భూభారతి, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మకూరు మండలంలో 412 గృహాలు లబ్ధిదారుకు మంజూరు చేశారు, నూతన రేషన్ కార్డులు, 1136 లబ్ధిదారులకు మంజూరు చేశారు, గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని మీరు రేవూరి ప్రకాష్ రెడ్డిని విమర్శించడం ధర్మారెడ్డి ఖబర్దార్ అని అగ్రహం వ్యక్తం చేశారు, రేవూరిపై చేస్తున్న విమర్శలు బాధ్యత రహితానికి నిదర్శనం నీవు ప్రజా ప్రతినిధిగా పనికిరావు,వ్యాపారవేత్త పనికి వస్తావు, అభివృద్ధి పేరుతో, కాంట్రాక్టుల పేరుతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్న ఘనత మీది, ఏ అవినీతికి పాల్పడని స్థానిక ఎమ్మెల్యే పై మీరు విమర్శించే స్థాయి కాదని, ఎద్దేవా చేశారు, కెసిఆర్ కుటుంబం మీ రాజకీయ లబ్ధి కొరకు విమర్శలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ప్రజలు, కార్యకర్తలు, ఊరుకునే ప్రసక్తి లేదు, నియోజవర్గానికి వచ్చినట్లయితే ప్రజల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని ఆయన అగ్రహం వ్యక్తం చేశారు, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కు క్షమాపణ చెప్పాలని అర్షం అశోక్ డిమాండ్ చేశారు.

# విలీన దినోత్సవం చరిత్రను స్మరించుకుంటూ



మన// సాక్షి// గొంతుక //గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా. స్థానిక రీగల్ షుమార్ట్ వద్ద ఘనంగా నిర్వహించిన విలీన దినోత్సవ కార్యక్రమంలో, రామగుండం ఎమ్మెల్యే %వీ.నా% రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ గారు పాల్గొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంలో బొంతల రాజేష్ మాట్లాడుతూ, 1948లో పోలీస్ ఆక్షన్ తర్వాత హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం కావడం ఒక చారిత్రాత్మక సంఘటన. ఈ విలీనంతోనే తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ లభించి, ప్రజాస్వామ్యానికి మార్గం సుగమమైంది. విలీన దినోత్సవం అంటే కేవలం ఒక జ్ఞాపకం కాదు%ౌ% అది మన ఆత్మగౌరవాన్ని కాపాడిన పోరాటానికి గుర్తు అని,"మన తెలంగాణా తల్లి కోసం పోరాడిన వీరుల త్యాగాలను తరతరాలు గుర్తు చేసుకోవాలి. విలీన దినోత్సవం మనకు ప్రేరణ, మనకున్న బాధ్యత %-% వారి ఆశయాలను నెరవేర్చడం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని, జై తెలంగాణా %-% జై హింద్ నినాదాలతో వాతావరణాన్ని దేశభక్తి ఉప్పొంగేలా మార్చారు.



# మృతి చెందిన ఆటోడ్రైవర్ కుటుంబానికి ఎమ్మెల్యే సహాయం...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ,చిన్నరామన్ చర్ల గ్రామానికి చెందిన జేరిపోతుల నర్సింహులు ఆటో నడుపుకుంటూ జీవనం గడుపుతూ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా ఈ విషయాన్ని మాజీ సర్పంచ్ యం.డి ఖలీలా బేగం అజామ్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఆ కుటుంబానికి సహాయంగా 5000 రూపాయలను ఆర్థిక సాయం గా అందించినారు. మా కుటుంబానికి ఆర్థిక సంబంధించిన ఎమ్మెల్యేకి, కృషి చేసిన మాజీ సర్పంచికి ప్రత్యేక ధన్యవాదాలు ఆ కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి కరుణాకర్ రెడ్డి,వంగ మల్లారెడ్డి, బుసుగంపల చంద్ర గౌడ్, దొమ్మాట సిద్ధులు,బెజగం మహేష్, గాదపాక ఎల్లయ్య ,కంత్రి పోశయ్య , లాజర్, గాదపాక నర్సయ్య , కొమ్మరాజుల కిష్టయ్య ,దొమ్మాట కరుణాకర్, గందమల్ల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవం

## -మండల కేంద్రంలో ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం, సందర్భంగా మండల కేంద్రం లో జాతీయ జెండా ఎగరావేసిన బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్. తదనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ మాట్లాడుతూ ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాని భారతదేశం లో విలీనం చేసి తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం కలిపిస్తే నేడు మన ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్నిప్రపంచంలోఉన్నతమైన స్థానం లో పెట్టి ప్రజలకు సుస్థిరమైన పాలన అందిస్తున్నారని గుర్తు చేశారు .మోడీ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 25 మంది రక్తదానం చేసి మరొక ప్రాణానికి దాతలు కాగలిగారు.ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు మేకల యాదగిరి రెడ్డి, నాగిని యాదయ్య , ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి, తాంద్ర రవీందర్ , కొండా మధుకర్ రెడ్డి, ఆంబోజి జగదీశ్ యాదవ్ , గొల్లపల్లి జంగయ్య గౌడ్ , కుమ్మరి గూడెం పురుషోత్తం , రాయకంటి విజయ్ కుమార్, పల్లపు నరేష్ , మాధం జంగయ్య ,నాయిని పాండు రంగా రెడ్డి , ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,దేవరకొండ ఈశ్వర్,బొక్క బాలవర్ధన్ రెడ్డి, గౌర లక్ష్మన్,నడుకుడి కృష్ణ , పత్తి రాజు , బొడ్డు బాష ,సాటు మల్లేష్,కుంటి రాజు యాదవ్,నీలం రమేష్,కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి,గంగల శ్రీశైలం,మారగోని శేఖర్, పుప్పాల శాంతి కుమార్ బూతరాజు నాగరాజు,యెడల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు



# బీర్ల ఐలయ్యను సన్మానించిన జంగిటి విద్యనాథ్

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జనగామ కు వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాల అమలు చేస్తూ ప్రజా పాలన చేస్తుందని, నిరుపేదలకు అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో జనగామ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 (మన సాక్షి గొంతుక)ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తిరుమలా యపాలెం మండలం మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు షూస్(బూట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశయ్య నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఇబ్బందులు గురించి ఆయనకు వివరించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శాంతమ్మ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు ఎర్రగడ్డ గ్రామ పెద్దలు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, చింతలపూడి రామారావు, నల్లమల్ల కిరణ్ కుమార్, గద్దల సుధాకర్, గుండమల్ల మోహన్ రావు, పాలకుర్తి రమేష్,గద్దల సురేష్, చెరుకుపల్లి ఇసుమదు, గోవింద బన్ను, గోవింద బిక్షం, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతిని వేడుకలు



చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 17,చేగుంట మండల పరిదిలోని కసానపల్లి గ్రామం లో విశ్వకర్మ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం విశ్వకర్మ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వడ్ల మల్లయ్యా చారి బాలరాజ్ చారీ, నాగరాజు చారీ, నరేష్ చారి, రాము చారి, బాలు చారి, నవీన్ చారి, విష్ణువర్ధన్ చారి, అబిలాష్ చారి, రాజు చారి, ఎల్లం,తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పుట్టినరోజు సందర్భంగా

# పండ్లు పంపిణీ



మన సాక్షి గొంతుక న్యూస్/లింఘాల ఘనపురం:తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.అదేవిధంగా ప్రియతమ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ మరియు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చౌదరిపల్లి సతీష్,కేమిడి నాగరాజు,ప్రధాన కార్యదర్శి సందీప్,జుట్టు యాకుబ్,కేమిడి సందీప్,నాగరాజు,మల్లేష్, సాయికుమార్,కార్తీక్, మచ్చగిరి,ఆంజనేయులు, నవీన్,ప్రశాంత్,ఆకుల రవి, సురేందర్ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి మహిళా నాయకురాలు మౌనిక యాదవ్ రాజీనామా......



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:కాంగ్రెస్ పార్టీకి తన రాజీనామాను సమర్పిస్తున్నట్లు యువ మహిళా నాయకురాలు చెరుకూరి మౌనిక యాదవ్ తెలిపారు.ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ గడ్డమీద భూమి కోసం,భుక్తి, విముక్తి,రాష్ట్ర సాధన కోసంఎన్నో ఉద్యమాలు పురుడు పోసుకున్నాయి.వచ్చిన ప్రతి ఉద్యమం ఈ గడ్డమీద విరజిల్లడంలో మెజార్టీ జనాభా కలిగిన బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ ప్రజలదే ముఖ్య పాత్ర.అయినప్పటికీ మన జాతుల జీవన ప్రమాణాలు ఇప్పటికీ మెరుగుపడలేదు.దానికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ అతి ప్రాముఖ్యమైన విషయం రాజకీయంగా మన బిడ్డలకు అవకాశాలు దక్కకపోవడం, అందుకు నిదర్శనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కావచ్చు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కావచ్చు ఇప్పటివరకు ఒక్క బీసీ ముఖ్యమంత్రి కూడా కాకపోవడమే.ఇప్పటివరకు రాజకీయంగా ముందున్న వర్గాల వాళ్లే అన్ని రంగాలలో ముందున్నారు.మనం ఇంకెన్ని సంవత్సరాలు ఈ పార్టీలకు ఊడిగం చేసిన మన బతుకులు ఇట్లానే ఉంటాయని గమనించి,తెలంగాణ ప్రజల ప్రశ్నించే గొంతుక గౌరవనీయులు తీన్మార్ మల్లన్న మెజారిటీ ప్రజలైన మన బీసీ వర్గాలకు అధికారం దక్కాలి అనే సదుద్దేశంతో మన జాతుల మనుగడ కోసం,అధికారం,ఆత్మ గౌరవం,వాటా అనే సరికొత్త నినాదంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీని (%ు॥ూ%) స్థాపించడం జరిగింది.పార్టీ స్థాపించిన శుభ సందర్భంలో తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలంగా నమ్ముతూ,తెలంగాణ రాజ్యాధికార పార్టీతో మన బడుగు బలహీన ప్రజలందరికీ ఆత్మగౌరవం అధికారం వాటా అందరికీ దక్కుతాయని కాంక్షిస్తూ,రాజ్యాధికారాన్ని సాధించే దిశలో మల్లన్న అడుగుజాడల్లో నడిచి మన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నా వంతు కృషి చేయడానికి తాజ్ కృష్ణ హెూటల్ వేదికగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో బుధవారం చేరడం జరిగిందన్నారు.బీసీ బిడ్డగా తను కోరుకునేది ఒక్కటే అని,మన కోసం మన పార్టీ ఆవిర్భవించింది.పార్టీకి ప్రతి ఒక్కరు అండగా నిలిచి రాజ్యాధికార సాధన దిశలో భాగస్వాములు కాగలరని కోరుకుంటున్నా అన్నారు.




## గండీడ్‌లో ఘనంగా ప్రజా పాలన, విమోచన దినోత్సవ వేడుకలు



(మన సాక్షి గొంతుక న్యూస్ 17, సెప్టెంబర్, గండీడ్, ప్రతినిధి:) గండీడ్: హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజైన బుధవారం (17-09-2025)ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గండీడ్ మండలంలో వివిధ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ జెండా ఆవిష్కరణలు జరిగాయి.మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మల్లికార్జునరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో హరిచందర్ రెడ్డి జెండాలను ఆవిష్కరించారు. పిఎసిఎస్ కార్యాలయంలో ఉమ్మడి గండీడ్ మండల పిఎసిఎస్ చైర్మన్ జి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ సీఈఓ ఆశన్న, సిబ్బంది, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏవీ రాములు, బిజెపి రాష్ట్ర నాయకులు, మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ బాలయ్య, జనార్ధన్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రామచంద్రరెడ్డి, సుదర్శన్ రావు (మాజీ పిఎసిఎస్ చైర్మన్), ఎంపీడీవో హరిచందర్ రెడ్డి, భగవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే పాఠశాల విద్యార్థులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని తెలంగాణ విమోచన యోధుల త్యాగాలను స్మరించారు. నాయకులు మాట్లాడిన సందర్భంలో ఈ దినోత్సవం రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిందని, ప్రజలకు స్ఫూర్తినిచ్చే రోజని పేర్కొన్నారు




## మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీ రాజ్ భూపాల్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ , బీజేపీ ఆదిభట్ల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదిభట్లలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి సాధించేందుకు ప్రజలు చేసిన వీరోచిత పోరాటం ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం ప్రతి ఒక్కరికీ గర్వకారణం అని పేర్కొన్నారు.మోదీ జన్మదినం సందర్భంగా వారిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదాన శిబిరం నిర్వహించడం సమాజానికి ఎంతో మేలుచేసే పని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా అనేక ప్రాణాలు రక్షించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ,ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ గజ్జల నర్సింహా రెడ్డి , బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోరెడ్డి నర్సింహా రెడ్డి , నోముల దయానంద్ గౌడ్ , బోస్ పల్లి ప్రతాప్ ,బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి , భువనగిరి పార్లమెంట్ కో%-%కన్వీనర్ నారాయణ యాదవ్ , సేవా పక్ష కో%-%కన్వీనర్ మధుకర్ రెడ్డి , బీజేపీ నాయకులు ఉడతల అశోక్ , యాచారం మండలం బీజేపీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## తాళం వేసి ఉన్న 3 ఇళ్లలో చోరీ




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 17 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)పట్టణం లోని అయ్యప్ప దేవాలయం ఆనుకొని ఉన్న హరిహరన్ కాలనీ లో వరుసగా తాళాలు వేసి ఉన్న 3 ఇళ్లలో చోరీ, మొత్తం 12 గ్రా. బంగారం చోరీకి గురైనట్లు తెలిపిన భాదితులు. కాలనీ లో పని చేయని సీసీ కెమెరాలు, చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించిన టౌన్ సీఐ కరుణాకర్.ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తాము ఇంట్లో లేని సమయంలో తమ ఇంట్లో ఉన్న బంగారం, విలువైన వస్తువులు, బంధువుల ఇండ్లలో కానీ, బ్యాంక్ లాకర్లలలో భద్రపరచుకోవాలని సూచించారు., వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎప్పటికపుడు మెంటెనేన్స్ చేయాలని, సీసీ కెమెరాలు ఉండడంతో ఇటువంటి దొంగతనాలలో దొంగలను పట్టుకోవడం సులభం అవుతుందని తెలిపారు.

## ప్రాథమికోన్నత పాఠశాలలో గురుపూజోత్సవం

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:గురుశిష్య సంబంధం ఎంతో పవిత్రమైందని,విలువైందనిచీటాకోడూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలేటి రాజారెడ్డి అన్నారు.పాఠశాలలో బుధవారం జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా




రాజారెడ్డి మాట్లాడుతూ అనాదిగా భారతీయ సాంస్కృతిక వారసత్వం మనకు విద్య ద్వారానే భావి తరాలకు అందించబడుతున్నదన్నారు.విద్యను పిల్లలకు అందించే గొప్ప కార్యాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు జ్ఞాన స్వరూపునిగా నిత్య విద్యార్థిగా పరిశోధకునిగా విశిష్టతలు మూర్తీభవించిన వ్యక్తి అని,గురువులకు విద్యార్థులు సన్మానం జరుపడం ఈ గురుపూజోత్సవ ప్రత్యేకత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఉపాధ్యాయ బృందం శ్రీమతి సుశీల,సుందర్ రాజ్ సింగ్,పానుగంటి రామమూర్తి,జి.శ్రీనివాస్, నరసింహులు తో పాటు విద్యార్థులు,పేరెంట్స్ పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు అందించాలి



తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 17 (మన సాక్షి గొంతుక )ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ.. సశక్తి పరివార్ కార్యక్రమం అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు



అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, డిప్యూటీ డిఎం%డ%హెచ్ఓ డా. చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, డాక్టర్ బి వసుంధర జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇబ్రాయిల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగీలాల్ మండల కాంగ్రెస్ నాయకులు మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ రామ సహాయం అరవింద్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ తాటికొండ కిరణ్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ జాల కిరణ్ ఇస్లావత్ ఎంటెక్ రవి గుగ్గిళ్ళ అంబేద్కర్ గుగులోత్ సురేష్ భానోత్ బాలాజీ గూగులోత్ వీరన్న చీమ లక్ష్మయ్య గోళ్ళ లింగయ్య నల్లబెల్లి లింగన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా బీర్లను కలిసిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ను తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షుడు భూష రమేష్ యాదవ్,ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జర్నలిస్టుల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఒక సమావేశం ఏర్పాటు చేసి ఎటువంటి సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేయు వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్,కోశాధికారి నవీన్ చారి,కార్యదర్శులు, అఫ్రోజ్,సాంబయ్య చారి,నూనె ముంతల పరశురాములు,మహేందర్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కోడూరి మహాత్మాచారి ...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఎందరో మహనీయుల త్యాగఫలం రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన తెలంగాణ సెప్టెంబర్ 17శుభదినం రోజున జరుపుకుంటున్న ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ బచ్చన్నపేట చౌరస్తా వద్ద జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా తెలంగాణ –కోటి రతనాల వీణ 1948 సెప్టెంబర్ 17న రాచరిక పాలన ముగిసి, తెలంగాణలో ప్రజాస్వామిక యుగానికి నాంది పలికిన ఆ మహత్తర దినోత్సవాన్ని స్మరించుకుంటూప్రజలే పాలకులు అన్న నమ్మకాన్ని నాటిన ఈ చారిత్రక రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు ప్రజాస్వామ్యంలో ప్రజలు కేంద్రబిందువు అని తెలియజేశారు. తెలంగాణ సాధించుకున్న తర్వాతస టిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుందని, బంగారు తెలంగాణ అని చెబుతూ వాళ్ల ఇండ్లు మాత్రమే బంగారంతో నిండిపోయాయని పేద ప్రజలను కష్టాల పాలు చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అందజేసి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ,సన్న బియ్యం , కొత్త రేషన్ కార్డులు, ఉచిత కరెంట్ బిల్లు, సబ్సిడీ గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇంకా అనేక పథకాలు అమలు చేసి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి డిపాజిట్లు రాకుండా వారిని తరిమే రోజులు రానున్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జంగిటి విద్యనాథ్, బాలకిషన్, గుట్ట డైరెక్టర్పూత్రపు రామకృష్ణ,కూరాకుల రవి ,కృష్ణవేణి, బాలమణి, దాచేపల్లి రాజయ్య, నీల మల్లేష్, హరినాథ్, సుధాకర్, కర్ణాకర్, మల్లయ్య, లక్ష్మయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## హోంవర్క్ రాయలేదని చెయ్యి విరగ కొట్టిన లెక్చరర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: హోంవర్క్ రాయలేదని జూనియర్ కళాశాల లెక్చరర్ డబ్బులు డిమాండ్ చేసి విద్యార్థి చెయ్యి విరగొట్టిన సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ పరిధిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీ చదివే విద్యార్థి అఖిల్ (17) ను స్లిప్ టెస్ట్ రాయకుంటే 250/- రూపాయల ఫైన్ కట్టాలని లేదంటే 25 సార్లు రాయాలి అని కళాశాలలో ఇంగ్లీష్ బోధించే లెక్చరర్ అఖిల్ ని డిమాండ్ చేశారు. దీనికి అఖిల్ రెండు రోజులు టైం ఇవ్వండి సార్ రాసుకొస్తాను అని బదులు ఇవ్వగా రాయకుంటే డబ్బులు ఫైన్ కట్టాలని డిమాండ్ చేయగా నేను డబ్బులు కట్టలేను అన్నందుకు అఖిల్ ని ఇష్టం వచ్చినట్లు కొడుతూ నిన్ను చంపి జైలుకు వెళ్తా అని లెక్చరర్ బూతులు తిడితు కొట్టి చేయి విరగొట్టడం జరిగింది. దీంతో విద్యార్థి కళాశాల ప్రిన్సిపాల్ కు కంప్లీట్ ఇవ్వగా అతను కూడా నువ్వు కాలేజీలో ఉంటే ఉండు లేకపోతే లేదు అని దురుసుగా మాట్లాడడంతో చేసేది లేక విద్యార్థి ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో లెక్చరర్ పై ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన ఏబీవీపీ, ఎన్ఎస్యుఐ, ఎస్ఎఫ్ఐ పలు విద్యార్థి సంఘాల నేతలు కళాశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. కళాశాల యజమాన్యం దురుసుగా ప్రవర్తించిన లెక్చరర్ ను వెంటనే విధుల నుంచి తొలగిస్తాం అని హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.